**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

**రాజధాని వార్తలు**

**RAJADHANI VARTALU**

For advertisements
Call @
9985253306
9440662699

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 143, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 బుధవారం (Wed), 08-11-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# అన్నదాతకు అండగా నిలబడ్డాం-ప్రతీ విషయంలో...

- ప్రతీ విషయంలో అన్నదాతకు అండగా నిలబడ్డాం
- పుట్టపర్తిలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి
- ఐదో ఏడాది రెండో విడతలో వైయస్ఆర్ రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి
- ఒక్కొక్కరికి రూ.4,000 చొప్పున 53.53 లక్షల మంది రైతన్నలకు రూ.2,204.77 కోట్ల రైతు భరోసా సాయం అందజేత
- 14 ఏళ్ల సీఎంగా ఉన్న చంద్రబాబు రైతులకు చేసిందేమీ లేదు
- రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలని గతంలో ఎప్పుడూ ఆలోచన చేయలేదు
- మన ప్రభుత్వం రైతులకు అందించిన సాయం రూ.33,209.81 కోట్లు
- పీఎం కిసాన్ నిధులు కూడా విడుదల చేయాలని కేంద్రాన్ని కోరాను
- నా నిరుపేద వర్గాలకు మంచి జరగాలని అడుగులు వేశాం
- గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా చూడండి
- చంద్రబాబు హయాంలో హెరిటేజ్ కంపెనీకి లాభాలు పెరిగాయి
- పంట సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం
- గడిచిన 4 ఏళ్లలో రూ.60 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేశాం
- సున్నా వడ్డీకి నిజమైన అర్థం చెబుతూ రైతన్నకి భరోసా కల్పిస్తున్నాం
- చంద్రబాబు పేరు చెబితే స్కామ్‌లే గుర్తుకొస్తాయి
- రాష్ట్రాన్ని దోచుకునేందుకే చంద్రబాబుకు అధికారం కావాలి
- మీ బిడ్డకు ఎల్లోమీడియా అండదండలు లేవు
- రాబోయే రోజుల్లో మోసాలు, అబద్ధాలు నమ్మకండి
- మీకు మంచి జరిగి ఉంటే మీరే సైనికులుగా నిలబడండి
- గెలిచేందుకు ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, దత్తపుత్రుడి సపోర్టు అవసరం లేదు

**పుట్టపర్తి:** వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీ విషయంలో అన్నదాతలకు అండగా నిలబడ్డామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నాలుగేళ్ల పాలనలో మొత్తం రూ.33,209.81 కోట్లు రైతులకు సాయంగా అందించామన్నారు. 14 ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రైతులకు చేసిందేమీ లేదు. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలని గతంలో ఎప్పుడూ ఆలోచన చేయలేదు. రైతులకు మంచి చేయాలనే ఆలోచన చంద్రబాబుకు ఎందుకు రాలేదని సీఎం వైయస్ జగన్ ప్రశ్నించారు. వరుసగా ఐదో ఏడాది రెండో విడతలో వైయస్ఆర్ రైతు భరోసా నిధులను సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేశారు. పుట్టపర్తిలో బటన్ నొక్కి ఒక్కొక్కరికి రూ.4,000 చొప్పున 53.53 లక్షల మంది రైతన్నలకు రూ.2,204.77 కోట్ల రైతు భరోసా సాయం అందజేశారు.

దేవుడి దయంతో మంచి కార్యక్రమం జరుగుతోంది. వైయస్ఆర్ రైతు భరోసా పథకం ద్వారా రైతన్న ఖాతాల్లోకి డబ్బు జమ చేస్తున్నాం. రైతులు ఇబ్బందులు పడకూడదనే రాష్ట్ర ప్రభుత్వం ముందుగా నిధులు ఇస్తోంది. పీఎం కిసాన్ నిధులు కూడా విడుదల చేయాలని కేంద్రాన్ని కోరాను. ఈనెలలోనే అవి కూడా వస్తాయి.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను నాయకత్వంలోకి తీసుకొచ్చాం. నా నిరుపేద వర్గాలకు మంచి జరగాలనే అడుగులు వేశాం. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలున్న గిరిజన రైతున్నలకు రైతు భరోసా అందించాం. గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా?. గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా చూడాలి. సామాజిక సాధికార యాత్రకు విశేష స్పందన వస్తోంది. బాబు హయాంలో వ్యవసాయానికి ఏడు గంటల కరెంట్ కూడా ఇవ్వలేకపోయారు. మీ బిడ్డ ప్రభుత్వంలో పుష్కలంగా వర్షాలు పడ్డాయి. గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా?. ఈ నాలుగేళ్లలో రూ.7800 కోట్ల బీమా అందించాం. ఈ క్రాప్ ద్వారా ప్రతీ రైతుకు మంచి జరిగేలా చేస్తున్నాం. ప్రతీ గ్రామంలో నేడు ఆర్బీకే కేంద్రాలు పనిచేస్తున్నాయి.

గడచిన నాలుగేళ్ల కాలంలో రూ.60వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేశాం. చంద్రబాబు హయాంలో వరుసగా ఐదేళ్లు కరువే. దేవుడి దయతో గత నాలుగేళ్లలో కరువు మాటేలేదు. మన ప్రభుత్వంలో పంట సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. సున్నా వడ్డీకి నిజమైన అర్థం చెప్తూ రైతన్నకి భరోసా కల్పిస్తున్నాం. గతంలో సున్నా వడ్డీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం జరిగింది. చంద్రబాబు హయాంలో హెరిటేజ్ కంపెనీకి లాభాలు పెరిగాయి. రైతులకు ఎందుకు మంచి జరగలేదు.

ప్రధాన పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధర కేంద్రం చెప్పకపోయినా కూడా మన ఆర్బీకేల్లో జాబితా పెట్టి రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు మన ప్రభుత్వం రూ.8 వేల కోట్లు వెచ్చించింది. ఈ రోజు పంటలను మన ప్రభుత్వం కొనుగోలు చేసింది. కేవలం మీ బిడ్డ పాలనలోనే ఇది జరుగుతుంది. గతంలో 14 ఏళ్లు సీఎంగా పని చేసిన వ్యక్తులు ఎందుకు చేయలేకపోయారో ఆలోచన చేయండి.

సున్నా వడ్డీ..సున్నా వడ్డీకి నిజమైన అర్థం చెబుతూ..పంట రుణాలు సరైన సమయంలో చెల్లిస్తే ప్రభుత్వం సున్నా వడ్డీకే రుణాలు ఇస్తుందని రైతులకు భరోసా కల్పించాం. గతంలో చంద్రబాబు పాలనలో ఎందుకు సున్నా వడ్డీ నీరుగార్చిందో ఆలోచన చేయండి.

వ్యవసాయం ఒక్కటే చేస్తే రైతుకు సరైన ధరలు రావు. సరైన పరిస్థితులు రావు. రైతులకు పాడి రైతులను ఆదుకోవాలని మన ప్రభుత్వం అడుగులు వేసింది. చంద్రబాబు హెరిటేజ్, చంద్రబాబు మిత్ర బృందం ౖ%ప్తు% యిరీలకు గతంలో లాభాలు పెరిగాయి. ఈ రోజు రాష్ట్రంలో అమూల్ సంస్థను తీసుకువచ్చి పాడీ రైతులకు పాల వెల్లువ కార్యక్రమం ద్వారా ఈ 53 నెలల్లోనే ప్రతి లీటర్‌కు రూ.10 నుంచి 22 దాకా అదనంగా ఆదాయం వచ్చే పరిస్థితులు మీ బిడ్డ హయాంలోనే జరుగుతోంది. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు హయాంలో ఎందుకు పాడి రైతులకు ఆదాయం ఇచ్చే ఆలోచన చేయలేదు.

వ్యవసాయం చేస్తున్న భూములు గ్రామాల్లోనే ఉన్నాయి. మన భూములకు ఈ రోజు రికార్డులు అప్‌డేట్ కాక ఇబ్బందులు పడుతున్నారు. విఫరీతమైన సమస్యలు ఉన్నా గత పాలకులు ఏ రోజు పట్టించుకోలేదు. వందేళ్ల తరువాత మన గ్రామాల్లో సమగ్ర భూ సర్వే చేసి రికార్డులు అప్‌డేట్ చేసి భూవివాదాలకు శాశ్వతంగా స్వస్తీ పలుకుతూ మీ బిడ్డ పాలనలోనే సర్వే చేయిస్తున్నాం. ఏకంగా 19.31 లక్షల కుటుంబాలకు మేలు చేస్తూ 20 ఏళ్లకు పైగా అసైన్డ్‌భూములు సాగు చేస్తున్న వారికి అందరికీ ఆ భూములపై హక్కులు కల్పిస్తూ..22ఏ ఇరుక్కున్న చుక్కల భూములకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నాం. షరతులు గల పట్టాల భూములు , ఇనాం భూములు ఉన్న రైతులకు 34.89 లక్షల ఎకరాలకు ఏకంగా ఈ 53 నెలల కాలంలోనే పూర్తి హక్కులతో రైతులకు భూ యజమానుల చేతుల్లో పెట్టింది మీ బిడ్డ పాలనలోనే అని చెప్పడానికి గర్వపడుతున్నాను.

ఇన్ని లక్షల మంది రైతులకు, ఇన్ని లక్షల ఎకరాల భూములపై హక్కు లేని పరిస్థితిలో ఉంటే 14 ఏళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి వారికి మేలు చేయాలని ఎందుకు ఆలోచన చేయలేదో ఆలోచన చేయండి.

గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పండిన ఆహాం ధాన్యాలు సగటున ఏటా కేవలం 154 లక్షల టన్నులు అయితే..మనందరి ప్రభుత్వంలో మనం తీసుకున్న చర్యల వల్ల, దేవుడి దయ వల్ల, రైతుల కష్టం వల్ల ఆహారధాన్యాల దిగుబడి సగటున ఏటా 166 లక్షల టన్నులకు పెరిగింది. బాబు వస్తే ఆహార ధాన్యాల దిగుబడి ఎందుకు తగ్గింది. మన హయాంలో ఎందుకు పెరిగిందో ఆలోచన చేయండి.

చంద్రబాబు హయాంలో ప్రతి ఏటా కూడా కరువే చూశాం. కరువు ఉన్నప్పుడు రైతులను ఆదుకోవాలి. రైతులకు తోడుగా నిలవాలి. ఇలాంటి పరిస్థితిలో చంద్రబాబు చేసింది ఏమిటంటే..చంద్రబాబు అధికారంలోకి రావడానికి రూ.87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చాడు. బ్యాంకుల్లో ఉన్న బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. రైతులు ఆ మాటలు నమ్మి ఓటు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు చేసిన మోసం ఏంటంటే రైతులను మోసం చేశాడు. బ్యాంకుల్లో ఉన్న బంగారం వేలం వేశారు. చివరకు రుణాల మాఫీ పరిస్థితి దేవుడెరుగు. ఐదేళ్ల కాలంలో ముష్టి వేసినట్లు ఐదేళ్లలో కేవలం రూ.15 వేల కోట్లు విధిలించారు.

ఈ రోజు మీ బిడ్డ హయాంలో నాలుగేళ్ల పాలనలో ఎక్కడా కరువు మండలం ప్రకటించకుండా సమృద్ధిగా వర్షాలు కురిశాయి. ఈ ఏడాది వర్షాభావం కారణంగా కొన్ని మండలాలు మాత్రమే కరువు వచ్చింది. 53 నెలల్లో ప్రతి రైతుకు తోడుగా నిలబడుతూ వైయస్ఆర్ రైతు భరోసా పథకం కింద రూ.33,210 కోట్లు నేరుగారైతులకు ఇవ్వగలిగాం. వ్యవసాయ రుణాలకు సున్నా వడ్డీ కింద అందించిన సాయం మరో రూ.1834 కోట్లు, వైయస్ఆర్ ఉచిత పంటల బీమా కింద రూ. 7802 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.1976 కోట్లు, విత్తన సబ్సిడీ కింద మరో రూ.1256 కోట్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం చేసిన ఖర్చు మరో రూ.45 వేల కోట్లు, ఆక్వా జోన్లలో కరెంట్ సబ్సిడీ ఇస్తున్నది మన ప్రభుత్వం మాత్రమే. ఇలా ఈ 53 నెలలల పాలనలో ఒక్క రైతుకు మేలు చేసేందుకు అక్షరాల రూ.1.75 లక్షల కోట్లు రైతులకు ఇచ్చిన ప్రభుత్వం అని చెప్పడానికి మీ బిడ్డ ఈ రోజు గర్వ పడుతున్నాడు. సంతోష పడుతున్నాడు.14 ఏళ్లు సీఎంగా ఉండి కూడా, మూడుసార్లు సీఎం కుర్చీలో కూర్చొని ఉండి కూడా చంద్రబాబు ఇలాంటి ఆలోచన ఎందుకు చేయలేదో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. ఇలాంటి మేలు మీ బిడ్డ మాత్రమే ఎందకు చేయగలిగాడో ఆలోచన చేయండి.రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో ఆలోచన చేయండి.
చంద్రబాబును చూస్తే ఆయనకు ఎందుకు అధికారం కావాలో ఆలోచన చేయండి.
చంద్రబాబుకు అధికారం కావాల్సింది ప్రజలకు మంచి చేసేందుకు కాదు. రైతులు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలకు, చదువుకుంటున్న పిల్లలకు, నిరుద్యోగులకు మంచి చేసేందుకు కాదు. కేవలం తాను, తనతో పాటు ఉన్న ఒక గజదొంగల ముఠా. ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, వీరందరికీ తోడు ఒక దత్తపుత్రుడు. ఇదీ చంద్రబాబు గజదొంగల ముఠా. వీరికి అధికారం కావాల్సింది ఎందుకో తెలుసా? రాష్ట్రాన్ని దోచుకున్నందుకు, దోచుకున్నది పంచుకునేందుకు అధికారం కావాలి.

చంద్రబాబు పేరు చెబితే కనీసం ఒక్క మంచి స్కీమ్ అయినా మనకు గుర్తుకు వస్తుందా?. చంద్రబాబు హయాంలో పేదల గురించి, రైతుల గురించి ఆలోచన చేయలేదు. ఎవరి గురించి ఆయన ఆలోచన చేయలేదు. కేవలం స్కీమ్‌ల గురించి కాదు స్కామ్‌ల గురించి ఆలోచన చేశారు.

చంద్రబాబు హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్, ఫైబర్ గ్రిడ్ స్కామ్, మద్యం, ఇసుక స్కామ్, రాజధాని భూములు ఇంకో స్కామ్. ఏది ముట్టుకున్నా కూడా స్కామ్‌లే తప్ప స్కీమ్‌లు గుర్తుకు రావు.
అదే రాష్ట్రం, అదే బడ్జెట్..మారిందల్లా కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడు. అప్పుల్లో అప్పటి కన్నా మీ బిడ్డ ప్రభుత్వంలో గ్రోత్‌రేట్ తక్కువే. మీ బిడ్డ హయాంలో బటన్ నొక్కుతున్నాడు..నేరుగా ఇప్పటికే రూ.2.40 లక్షల కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్నాను. మరీ చంద్రబాబు హయాంలో ఎందుకు ఈ డబ్బులు ఇవ్వలేకపోయారు. ఆ డబ్బులన్నీ ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ఆలోచన చేయండి. ఇవన్నీ కూడా నిజాలు. ఇవన్నీ కూడా ప్రతి మనిషి ఆలోచన చేయాలి.

మీ బిడ్డ హయాంలో ఎందుకు స్కూల్ రూపురేఖలు మారుతున్నాయి. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం చదువులు వచ్చాయి. 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్ నుంచి డిజిటల్ క్లాస్‌లు, ట్యాబ్‌లు ఇస్తున్నాం. బైలివింగబుల్ పుస్తకాలు వచ్చాయి. చంద్రబాబు 14 ఏళ్ల పరిపాలనలో మన పిల్లల చదువులు, బడులు ఎందుకు మారలేదో ఆలోచన చేయండి. ఈరోజు పేద వాడికి ఆరోగ్యం బాగోలేకపోతే నేరుగా ఆ పేదవాడి ఇంటికే డాక్టర్ వెళ్తున్నాడు. అదే గ్రామంలోనే వైయస్ఆర్ విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీడాక్టర్ ఉన్నాడు. మీ ఇంటికే వచ్చి ఉచితంగా వైద్యం చేస్తూ మందులు ఇస్తున్నారు. మీ అందరికీ తోడుగా ఉండే సైన్యం గ్రామాల్లో ఉంది.

ఆరోగ్యశ్రీ కింద గతంలోవైద్యం అందేది కాదు.ఈ రోజు ఆరోగ్యశ్రీలో 3,200 ప్రొసిజర్లకు పెంచి పేదవాడికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్నాం. ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించాం. 104, 108 వాహనాలు కొత్తవి కొనుగోలు చేసి పేదవాడికి అండగా నిలిచాం. గ్రామాల్లోనే నేరుగా మీ ఇంటికి వచ్చి జల్లెడ పట్టి చెయ్యి పట్టుకుని వైద్యం అందిస్తున్నాం. ఇది మీ బిడ్డ హయాంలోనే ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయండి.

వ్యవసాయం, చదువులు, ఆరోగ్యరంగంలో

మిగతా 2లో

# రాజధాని వార్తలు

## యుద్ధోన్మాద విధానానికి వ్యతిరేకంగా ఇజ్రాయెల్ లో వెల్లువెత్తుతున్న నిరసన ప్రదర్శనలు...

మూడున్నర లక్షల మంది ఇజ్రాయెల్ సైన్యం గాజాపై వారం రోజులుగా భూతల యుద్ధాన్ని సాగిస్తోంది. దట్టమైన చీకటి రాత్రుల్లో కనిపించే కళ్ళద్దాలు సహా అత్యాధునిక సాంకేతిక సాయుధ సంపత్తితో అణువణువూ గాలించే సైనిక వ్యవస్థగా భారీగా ప్రచారం జరుగుతోంది. గాజా స్ట్రిప్ లో ప్రవేశించి వారం దాటింది. నాలుగు రోజుల క్రితం గాజా సిటీని కూడా చుట్టుముట్టింది. ఉత్తర, తూర్పు, పడమర వైపు ముట్టడించి దక్షిణ దిక్కు తప్పుకునేందుకు ప్రజలకు దారి ఇచ్చింది. విషయం ఏమిటంటే వారం రోజుల్లో గాజాలో ఒక్క బందీని ఇజ్రాయెల్ సైన్యం విడిపించలేదు. ఈ అత్యాధునిక సాయుధ సేన సాధించింది సున్న.

ఇదిలావుంటే ఇజ్రాయెల్ లో గత నాలుగైదు రోజుల నుండి యుద్ధ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తుతున్నాయి. నిన్న, నేడు ఉధృతంగా సాగుతున్నాయి. అవి టెల్ అవీవ్, హైఫా, ఈలెట్ లతో పాటు జెరూసలేం లో కూడా సాగుతున్నాయి. తుదకు నేతన్యాహూ నివాసం ఎదుట కూడా భారీగా జరుగుతున్నాయి. యుద్ధాన్ని వెంటనే విరమించాలి. బందీల్ని విడుదల చేయాలి. నేతన్యాహూ వెంటనే రాజీనామా చేయాలి. పై మూడు డిమాండ్లతో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇదిలావుంటే, నిన్న శనివారం ఇజ్రాయెల్ ఛానెల్-7 ఒక పోల్ నిర్వహించింది. 76 శాతం మంది ఇజ్రేలీ పౌరులు వెంటనే నేతన్యాహూ దేశ ప్రధానిగా రాజీనామా చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. 64 శాతం మంది వెంటనే తాజా ఎన్నికలు జరపాలని కోరారు.


బంధీల ఫోటోలతో ప్రదర్శనలు జరగడం గమనార్హం! బంధీల కుటుంబాల సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శనల్లో పాల్గొనడం విశేషం! మూడున్నర లక్షల మంది గాజా సిటీని ముట్టడించి గగనతల బాంబింగ్ తో ప్రజల ప్రాణాలు పొట్టన పెట్టుకోవడం తప్ప ఒక్క హమాస్ నేతని సజీవంగా బంధించింది లేదు. వారి వద్ద ఉన్న ఒక్క బందీని విడుదల చేయించింది లేదు. బంధీల విడుదల కోసం యుద్ధం పరిష్కారం కాదని, చర్చల ద్వారానే సాధ్యమని ఇజ్రాయిల్ పౌర సమాజం ఆందోళన చేస్తోంది. నేతన్యాహూ సర్కారు తన దేశ ప్రజల డిమాండ్ కి తలవంచి యుద్ధాన్ని విరమిస్తుందా? లేదా గాజాపై యుద్ధాన్ని కొనసాగించి తన స్వంత దేశ ప్రజలపై యుద్ధంగా దాన్ని మార్చుతుందా? వారం రోజుల్లో గాజాలో ఏదీ సాధించలేని నిరాశ నుండి అసహనంతో ఒక ఇజ్రాయెల్ మంత్రి గాజాపై అణుబాంబు అవకాశం గూర్చి హెచ్చరిక చేశాడు. అణుబాంబుతో బందీల్ని విడుదల చేయడం సాధ్యం అవుతుందా? ఇది ఇజ్రాయెల్ ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచుతుంది.

నేతన్యాహూ సర్కారు యుద్ధోన్మాద విధానాలు ఇజ్రాయెల్ పౌర సమాజం కూడా వ్యతిరేకిస్తూ భారీ ఎత్తున నిరసలకి దిగడం స్వాగతించే పరిణామం.

# Rythu Bharosa Kendram (RBK) - Does it really deserve awards ? - Part 7 Special...

As stated in many forums, Vet. Assistant / Gopalamitra is attached to each RBK, and they provide Vet care and Artificial Insemination as for the farmers registration through kiosks. As observed in 15 RBKs of Kollipara mandal, this service not provided by RBKs, and Vet asst is available at RBK. I am told the same old practice of services through Vet clinic is being followed.

Two years back, I could notice soil testing equipment in a few RBKs, and some demonstrations were conducted mainly to



impress the public representatives and media coverage. When I visited RBKs 15 days back, none of them had soil testing equipment and RBK in charges are not aware of soil samples collection and testing.

Same is the fate with natural farming, fisheries/prawn culture services, which include feed, seed, crop care services, storage structures, harvesting platforms.

As observed, most of the above services are nonstarters or abruptly withdrawn, as system is not equipped or competent to extend such services.

RBKs are non-performers when it comes to above mentioned services and cannot claim an award.

-BBC

For Ads. Call 9440662699

## వరుసగా ఐదవ ఏడాది...

**● పుట్టపర్తి (శ్రీ సత్యసాయి జిల్లా). వరుసగా ఐదవ ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద రెండవ విడత ఆర్థిక సహాయం...పుట్టపర్తి బహిరంగ సభ నుంచి కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి**

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి బహిరంగ సభ నుంచి మంగళవారం వరుసగా ఐదవ ఏడాది.. రెండవ విడతగా డా.వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు ఆర్థిక సహాయం పంపిణీని బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కే.వి.ఉషాశ్రీచరణ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తదితరులు ...

## సామాజిక రంగ వ్యయంలో దేశంలోనే- ఆంధ్రప్రదేశ్ టాప్ అన్న కాగ్ నివేదిక

విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, పౌష్టికాహారం, పారిశుధ్యం, మంచినీటి సరఫరా వంటి సామాజిక రంగ అభివృద్ధి కోసం, ప్రభుత్వాలు తమ బడ్జెట్లో కేటాయించిన సామాజిక వ్యయాలలో, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ గా, టాప్ పొజిషన్లో ఉందని, కాగ్ నివేదిక వెల్లడించడాన్ని, జగనన్న ప్రభుత్వంతోపాటు, మనందరికీ గర్వకారణ మంటూ, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆ తరువాతి స్థానాలలో వరుసగా గుజరాత్, కేరళ, తమిళనాడు,కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలున్నాయని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలు పేర్కొన్నాయన్నారు. 2023- 24 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలలైన ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు, వివిధ రాష్ట్రాల బడ్జెట్లలో సామాజిక వ్యయాలను కాగ్ వెల్లడించిందన్నారు. అందులో ఏపీ రూ 72,621.96 కోట్ల సామాజిక వ్యయంతో, బడ్జెట్లో 55.71 శాతం కేటాయింపులతో మొదటి స్థానంలో ఉండగా, రూ 43,107.44 కోట్లుగా, బడ్జెట్లో 42.83 శాతంతో గుజరాత్ ద్వితీయ స్థానంలోనూ, రూ 23,313.49 కోట్లుగా, బడ్జెట్లో 42.75 శాతంతో కేరళ తృతీయ స్థానంలోనూ, తమిళనాడు, కర్ణాటకలు నాలుగు, ఐదు స్థానాల్లో ఉండగా, రూ 34,035.92 కోట్లుగా, బడ్జెట్లో 31.34 శాతం సామాజిక వ్యయంతో, తెలంగాణ ఆరవ స్థానంలో ఉన్నాయన్నారు.

ఈ వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధితో పాటు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగిస్తారని కాగ్ తో పాటు, ఆర్బిఐ కూడా సామాజిక వ్యయాన్ని అభివృద్ధి కొలమానంగా తీసుకుంటారన్నారు. అలాగే పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,సామాజిక ఆస్తుల కల్పనకు చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో 60.86 శాతం ఖర్చు పెట్టి, తెలంగాణ మొదటి స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 53.37% ఖర్చు పెట్టి,రెండో స్థానంలో ఉందని కాగ్ నివేదిక తెలిపిందన్నారు.

సామాజిక సాధికార సాధనలో దేశంలో ప్రథమ స్థానంలో ఏపీ ఉండటానికి, గత 53 నెలల్లో శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, వ్యవస్థలలో, అన్ని సామాజిక తరగతుల ప్రజలకు వారి జనాభా దామాషాలో సామాజిక న్యాయాన్ని సక్రమంగా అందించడమే కారణమన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలలో సీఎం జగన్ తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో అమలుపర్చిన పథకాలు, పేదలు, బడుగుల జీవితాలలో మునుపెన్నడూ లేనంతగా వెలుగులు నింపాయన్నారు. పేదల ఆర్థిక విమోచన కోసం, బడుగుల సామాజిక మార్పు కోసం ఏపీలోని అన్ని వర్గాల ప్రజలందరి సాధికారితే లక్ష్యంగా,జగనన్న సాగిస్తున్న మహా యజ్ఞాన్ని గురించి, ఈరోజు ఊరూరా సాగిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రల రూపంలో ఓ జైత్రయాత్రలా సాగుతూ, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులంతా జరిగిన అభివృద్ధి,సంక్షేమాల గురించి సభల్లో సవివరంగా వివరిస్తున్నా రన్నారు. బస్సు యాత్రల్లో, సాయంత్రం పూట జరిగే సభల్లో ప్రజలందరూ మళ్లీ జగనే రావాలి... జగనే కావాలంటూ... ఫ్యాన్ గుర్తుకే మనందరి ఓట్లంటూ... రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ నే గెలిపించుకుందామంటూ... జై జగన్.. జై జై జగన్...అంటూ జగన్నినాదాలతో రాష్ట్రాన్ని మార్మోగిస్తున్నారన్నారు.

## అత్యుత్తమ 2% శాస్త్రవేత్తల జాబితాలో విఐటి -ఏపి విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు

**● 2023 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వేలో 'ప్రపంచంలో అత్యుత్తమ 2% శాస్త్రవేత్తల జాబితాలో విఐటి -ఏపి విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు.**

**రాజధాని వార్తలు, అమరావతి:** విఐటి - ఏపి విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వే ప్రకారం 'ప్రపంచంలోని టాప్ 2% శాస్త్రవేత్తల' ప్రతిష్టాత్మక జాబితాలో నిలిచారు.

ప్రొ. సచి నందన్ మొహంతి, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్

ప్రొ. ఎం. అజీస్, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్

ప్రొ.సూరిపెద్ది శ్రీనివాస్, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్

ప్రొ. జయేంద్ర కుమార్, స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా.ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ ఈ నిష్ణాతులైన అధ్యాపకులకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అధ్యాపకులు వారి వారి రంగాలకు చేసిన కృషి, నిబద్ధతకు నిదర్శనంగా ఈ గుర్తింపు రావటం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలియచేసారు. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ,ప్రపంచ %ఘా% ర్యాంకింగ్‌లపై ఇది గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యా సంస్థల నాణ్యత మరియు కీర్తిని అంచనా వేయడంలో ఈ ర్యాంకింగ్‌లు ఉపకరిస్తాయని తెలియచేసారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ స్టాన్‌ఫోర్డ్ యొక్క 'వరల్డ్స్ టాప్ 2% సైంటిస్ట్స్' జాబితాలో విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్‌లు ఉండటం విశ్వవిద్యాలయం కీర్తికి మరొక కలికితురాయని అభివర్ణించారు.

డా. రవీంద్ర ధూళి (డీన్, అకడమిక్ రీసెర్చ్) మాట్లాడుతూ, ఈ నలుగురు ప్రొఫెసర్స్ సాధించిన ఘనత వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను పెంపొందించడానికి మరియు విశ్వవిద్యాలయ నిబద్ధతను చాటిచెబుతుందని , విద్యారంగంలో విశ్వవిద్యాలయం ప్రతిష్ట, గుర్తింపు పెరగదానికి దోహద పడుతుందని అన్నారు.





| కాపుల సంక్షేమానికి మనందరి జగనన్న ప్రభుత్వం ఈ 52 నెలల పాలనలో.. పథకం పేరు | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) | కాపు కులాలకు గత ప్రభుత్వ 5 ఏళ్ల పాలనలో.. |
|---|---|---|---|
| DBT (Direct Benefit Transfer) | | | |
| వైఎస్సార్ ఆసరా | 7,16,734 | 2,083 | మాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టడంతో మహిళా సంఘాల నిర్వీర్యం.. |
| జగనన్న అమ్మ ఒడి | 4,04,583 | 2,248 | లేదు |
| జగనన్న చేదోడు | 18,019 | 52 | లేదు |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 4,33,909 | 655 | అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. అయినవారికే పరిహారం.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 2,11,178 | 191 | ఆలస్యంగా ఏళ్ళతరబడి పెండింగ్‌తో.. అదీ కొందరికే సాయం.. |
| జగనన్న తోడు (వడ్డీ) | 1,79,686 | 7 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు.. రుణాలే లేవు, ఇక వడ్డీ చెల్లింపుల ఊసే లేదు.. |
| జగనన్న వసతి దీవెన | 2,08,064 | 387 | ఇచ్చినవే అరకొర ఫీజులు.. అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. |
| జగనన్న విద్యా దీవెన | 2,29,030 | 1,192 | |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 2,029 | లేదు |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,335 | 2 | చాలీచాలని సాయం.. అదీ బకాయిలు పెడుతూ |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 2,577 | 35 | లేదు |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 7,19,845 | 7,734 | కోటాలు, కోతలతో వీలైనంతమందికి ఎగ్గొడుతూ.. తమవారికే సాయం.. |
| వైఎస్సార్ రైతు భరోసా | 7,85,700 | 4,383 | లేదు |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 5,52,662 | 105 | ఎప్పుడైనా ఇచ్చే అరకొర సాయం.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHGs) | 8,77,589 | 437 | 2016-17కే స్కీముకు స్వస్తి.. అప్పటికి ఇచ్చింది అతి స్వల్పం.. అప్పుల్లో డ్వాక్రా సంఘాలు.. |
| వైఎస్సార్ వాహన మిత్ర | 29,957 | 84 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 28,638 | 45 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 1,33,925 | 465 | అరకొర సాయం.. అదీ ఆసుపత్రులకు బకాయిలు పెడుతూ.. అతి తక్కువ ప్రొసీజర్లకే వర్తింపు |
| వైఎస్సార్ బీమా | 8,151 | 143 | అస్మదీయులకే లబ్ధి |
| జగనన్న విదేశీ విద్యా దీవెన | 51 | 14 | ఇచ్చిందే అరకొర, అదీ కొందరికే..! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట.. |
| అగ్రిగోల్డ్ | 24,617 | 21 | ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా లక్షలాది మందిని గాలికి వదిలేసిన వైనం.. |
| తెల్ల రేషన్ కార్డుదార్లకు ప్రత్యేక కోవిడ్ సాయం | 2,12,101 | 21 | వర్తించదు |
| DBT మొత్తం | 61,36,195 | 22,333 | |
| Non - DBT | | | |
| జగనన్న తోడు (రుణాలు) | 1,79,686 | 361 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు |
| జగనన్న గోరు ముద్ద | 4,02,076 | 376 | నాసిరకం ఆహారం.. ఉడికీ ఉడకని అన్నం, రుచీపచీ లేని కూరలు.. బకాయిలు |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 1,50,800 | 229 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం |
| జగనన్న విద్యా కానుక | 4,05,450 | 203 | అరకొరగా కొద్దిమందికే.. అదీ బడులు తెరిచిన 6-7 నెలలకు.. |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు (ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్ళు) | 2,46,080 ఒక్కో ఇంటి స్థలం విలువ కనీసం రూ.5 లక్షలు | 12,304 | లేదు |
| 8వ తరగతి చదువుతున్న పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ | 45,105 | 60 | లేదు |
| హౌసింగ్ | 1,35,236 | 3,381 | అతికొద్ది మందికే.. |
| Non - DBT మొత్తం | 15,64,433 | 16,914 | |
| మొత్తం (DBT + Non - DBT) | 77,00,628 | 39,247 | |


RAJADHANIVARTALU.COM 9440662699

## అన్నదాతకు అండగా నిలబడ్డాం-ప్రతి విషయంలో...

(1వ పేజీ తరువాయి)

కనీవిని ఎరుగని రీతిలో మార్పులు కనిపిస్తున్నాయి. కోటి 20 లక్షల మంది అక్కచెల్లెమ్మల సెల్‌ఫోన్లలో దిశ యాప్ కనిపిస్తోంది. ఆపదలో ఉన్న అక్కచెల్లెమ్మకు దిశ యాప్ తోడుగా నిలుస్తోంది. 10 నిమిషాల్లోనే పోలీసులు అక్కచెల్లెమ్మల చెంతకు చేరి అండగా నిలుస్తున్నారు. అక్కచెల్లెమ్మల చెయ్యి పట్టుకుని నడిపించే ఒక మంచి అన్న, తమ్ముడు ఈ రోజు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి వారికి మంచి చేసే ఆలోచన చేస్తున్నాడు. అక్కచెల్లెమ్మల మంచి కోసం అమ్మ ఒడి, వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ చేయూత, సున్నా వడ్డీ, అవ్వాతాతల మంచి కోసం పెన్షన్ పెంచుకుంటూ వారి ముఖాల్లో చిరునవ్వులు చూసేలా ఏకంగా రూ.3 వేల వరకు పెంచుతున్నాం. ఇవన్నీ గతంలో ఎందుకు జరుగలేదో ఆలోచన చేయండి. ఈ ఆలోచనకు పదును పెట్టండి.

మీ బిడ్డకు అబద్ధాలు ఆడటం చేతకాదు. మోసం చేయడం అంతకన్నా రాదు. మీ బిడ్డకు ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 సపోర్టు ఉండదు. దత్తపుత్రుడి సపోర్టు లేదు. కారణం మీ బిడ్డ వీరిని నమ్ముకోలేదు. మీ బిడ్డ నమ్ముకున్నది పైన దేవుడిని, మిమ్మల్ని మాత్రమే. మధ్యలో ఇంకెవరిని నమ్ముకోలేదు. అబద్ధాలు, మోసాలు నమ్మకండి. రాబోయే రోజుల్లో ఇంకా అబద్ధాలు ఎక్కువవుతాయి. మోసాలు ఎక్కువవుతాయి. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి చంద్రబాబు సైన్యం వస్తుంది. ప్రతి ఇంటికి కేజీ బంగారం ఇస్తామంటారు. ప్రతి ఇంటికి ఒక బెంజి కారు ఇస్తామని మోసం చేస్తారు. మోసాలు, అబద్ధాలు నమ్మకండి. మీ బిడ్డ కోరేది ఒక్కటే..ఈ నాలుగేళ్ల పాలనలో మీకు మంచి జరిగిందా? లేదా అన్నది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మీ ఇంట్లో మీ బిడ్డ వల్ల మంచి జరిగితే మాత్రం మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి.

గెలవడానికి ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 , దత్తపుత్రుడి సపోర్టుఅవసరం లేదు. గెలవడానికి పైన దేవుడి దయ, కింద మంచి చేసిన ఆ ప్రజల ఆశీస్సులు తప్ప మధ్యలో మరెవరి సపోర్టు అవసరం లేదు. ఇదీ మీ బిడ్డ నమ్ముకున్న ఫిలాసఫీ. గతంలో ఎప్పుడూ జరగని విధంగా 31 లక్షల ఇంటి స్థలాలు నా అక్కచెల్లెమ్మల పేరుతో ఉన్నాయి. ఇల్లు పూర్తి అయితే ఒక్కొక్కరి చేతిలో రూ.10నుంచి 15 లక్షల ఆస్తి ఉంటుంది. మీ బిడ్డ నమ్ముకున్నది ప్రతి ఇంటికి చేసిన ఇలాంటి మంచిని మాత్రమే మీ బిడ్డ నమ్ముకున్నాడు. ఇలాంటివి ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి.

మంచి చేస్తున్న మనందరి ప్రభుత్వానికి దేవుడి చల్లని దీవెనలు, ప్రజల చల్లని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి రైతు భరోసా ఐదో ఏడాది రెండో విడత సాయాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు రూ.35 కోట్లు మంజూరు చేశారు.

# దర్శనాలను సొమ్ముచేసుకునే వైసీపీనేతలు...

- **వెంకటేశ్వరస్వామి దర్శనాలను సొమ్ముచేసుకునే దుస్థితికి వైసీపీనేతలు, మంత్రులు దిగజారారు డబ్బుపిచ్చితో పవిత్రమైన టీటీడీని వైసీపీ కార్యాలయంగా మార్చేలా ఉన్నారు**
- **వైసీపీప్రభుత్వంలో పవిత్రమైన తిరుమల క్షేత్రం రాజకీయ, వ్యాపార కేంద్రంగా మారిందని చెప్పడానికి చింతిస్తున్నాం**
- **మంత్రులు రోజా.. సీదిరి అప్పలరాజు..ఉషశ్రీ చరణ్ లు స్వామి వారి దర్శనాల్ని సొమ్ముచేసుకోవడానికి వందలమందిని వెంటేసుకొని తిరుమలకు వెళ్తున్నారు**
- **దర్శనానికి సంబంధించిన నిబంధనల్లో టీటీడీ అధికారపక్షం విషయంలో ఒకలా.. ప్రతిపక్షాల విషయంలో మరోలా వ్యవహరిస్తోంది**
- **దేవాలయాలపై.. హిందువులపై దాడులకు తెగబడుతున్న వైసీపీప్రభుత్వంలో కొత్తగా అర్చకులపై దాడులు మొదలయ్యాయి.**
- **బుచ్చిరామ్ ప్రసాద్ (టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు)**

మంగళగిరి: రాష్ట్రంలో హిందూదేవాలయాల పరిస్థితి సర్వం స్వాహా అన్నవిధంగా తయారైందని.. గతంలో ఈ ప్రభుత్వంలో దేవాలయాలపై యథేచ్ఛగా దాడులు జరిగితే.. తర్వాత దేవాలయాల భూముల్ని ఆక్రమించుకునే తంతు నిర్విఘ్నం గా సాగిందని, చివరకు ఇప్పుడు పరమ పవిత్రమైన.. ప్రముఖ ధార్మిక విభాగమైన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పనితీరు.. నానాటికీ తీసికట్టుగా తయారైందని. టీటీడీని ఈ ప్రభుత్వం వ్యాపారకేంద్రంగా మార్చేలా వ్యవహరిస్తోందని టీడీపీ నేత బుచ్చిరామ్ ప్రసాద్ తెలిపారు. " జగన్ రెడ్డి ప్రభుత్వ ఆదేశాలతో టీటీడీ విభాగం గతంలో తిరుమలేశుడికి భక్తులు ప్రేమతో సమర్పించే సొమ్ముకి ఎసరు పెట్టాలని చూసింది. దానిపై ప్రతిపక్షాలు.. హిందూ ధార్మికసంస్థలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో భయపడి వెనకడుగు వేసింది. వైసీపీప్రభుత్వంలో పవిత్రమైన తిరుమల క్షేత్రం రాజకీయ, వ్యాపార కేంద్రంగా మారిందని చెప్పడానికి చింతిస్తున్నాం. ఆఖరికి స్వామివారి దర్శనాలను కూడా వైసీపీ నేతలు..మంత్రులు సొమ్ము చేసుకునే దుస్థితికి దిగజారారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తురాని వేంకటేశ్వరస్వామి.. పదవిలోకి వచ్చాక రోజాకు పదేపదే గుర్తుకు రావడం విడ్డూరం. మంత్రులు రోజా.. సీదిరి అప్పలరాజు..ఉషశ్రీ చరణ్ లు స్వామి వారి దర్శనాల్ని కూడా సొమ్ముచేసుకునే దుస్థితికి దిగజారారు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సంవత్సరానికి ఒకసారి కూడా తిరుమలకు వెళ్లని శ్రీమతి రోజా మంత్రి అయ్యాక వారంలో రెండుమూడుసార్లు తిరుమలకు ఎందుకు వెళ్తున్నారో ఆమే సమాధానం చెప్పాలి. టీటీడీని పైరవీల కేంద్రంగా మార్చిన మంత్రి రోజా.. నిస్సిగ్గుగా స్వామివారి దర్శనాల్ని సొమ్ము చేసుకుంటోంది. ఇటీవల ఆమె వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ స్వామివారి ఆలయంలో అభ్యంతరకర దుస్తులతో సంచరించాడు. అతని మెడలో శిలువ గుర్తు కూడా ఉంది. అలాంటి వ్యక్తి ఆలయంలోపలికి రావడంపై టీటీడీ ఏం సమాధానం చెబుతుందని... మంత్రితో వచ్చేవారు ఎలాంటివారైనా వారిని లోపలికి అనుమతిస్తారా అని టీటీడీ సెక్యూరిటీ విభాగాన్ని ప్రశ్నిస్తున్నాం. స్వామి వారిని వ్యక్తిగత ప్రయోజనాలకోసం దర్శించుకునే జాబితాలో మంత్రి రోజా అగ్రస్థానంలో ఉంటే.. ఆమెతో కొందరు అధికారపార్టీ వారు పోటీపడుతున్నారు. ఆమె తర్వాత జాబితాలో మంత్రి సీదిరి అప్పలరాజు, ఉషశ్రీ చరణ్, ఎచ్చెర్ల వైసీపీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్ లు ఉన్నారు. ఓటర్ల లిస్ట్ కంటే మంత్రుల వెంట స్వామి వారి దర్శనానికి వెళ్లేవారి జాబితా నే ఎక్కువ ఉంటోంది. ప్రజాప్రతినిధుల వెంట వచ్చేవారిలో 6 గురుకి మించి దర్శనానికి అనుమతించకూడదనే నిబంధనను టీటీడీ ఎందుకు అమలు చేయడం లేదు? అధికారపక్షం వారికి ఒక నియమం.. ప్రతిపక్షాలకు మరో నియమం ఎందుకు వర్తింపచేస్తున్నారో టీటీడీ పెద్దలు సమాధానం చెప్పాలి

**టీటీడీని వైసీపీ కార్యాలయంగా మార్చాలని చూస్తున్నట్టుంది**

వైసీపీఎమ్మెల్యేలు... మంత్రులు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని వైసీపీ కార్యాల యంగా మార్చాలని చూస్తున్నట్టుంది. అదే గానీ జరిగితే ఏడుకొండలవాడి ఆగ్రహంతో వారికి జరగాల్సిన శాస్తి జరుగుతుంది. నాస్తికుడైన భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ అయినప్పటినుంచీ స్వామివారి పవిత్రత.. తిరుమల క్షేత్రమహత్యం మంటగలుస్తూనే ఉన్నాయి. గతంలో రాజశేఖర్ రెడ్డి కూడా టీటీడీ ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డిని నియమించి ఏడుకొండలకు ఎసరు పెట్టాలని చూసి ఏమయ్యాడో ప్రజలకు బాగా తెలుసు. టీటీడీలో జరుగుతున్న ధర్మవిరుద్ధ...శాస్త్రవిరుద్ధ వ్యవహారా లపై పండితులు, హిందూసంఘాలు, హిందువుల తో మాట్లాడి, హిందూసమాజ, ఆలయాల రక్షణకోసం ఒక ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తాం.

**దసరా నవరాత్రుల వేళ దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తుల్ని ప్రభుత్వం నరకయాతన పెట్టింది**



దసరా నవరాత్రి పర్వదిన వేళల్లో ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ దర్శనానికి వెళ్లిన భక్తుల్ని ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కిలోమీటర్ల దూరంలోనే నిలిపేసింది. ప్రకాశం బ్యారేజ్ దాటగానే గుంటూరు ఆపై ప్రాంతాలనుంచి వచ్చేవారిని నిలిపేశారు. దాంతో ఎక్కడో దూరంగా ఉన్న అమ్మవారి ఆలయానికి వెళ్లడానికి సుదూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నరకయాతన పడ్డారు. నవరాత్రుల వేళ అమ్మవారి దర్శనానికి తగిన ఏర్పాట్లు చేయడంలో కూడా ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. దుర్గమ్మ సన్నిధిలో ఏర్పాటుచేసిన మండపాలు..పందిళ్లను వైసీపీ రంగులతో అలంకరించి అమ్మవారి ప్రతి ష్టను అపవిత్రం చేశారు.

**దేవాలయాలు.. హిందువులు.. అర్చకులపై జరుగుతున్న దాడులు.. హిందూ సమాజంపై కర్కశంగా వ్యవహరిస్తున్న కొందరి తీరుపై పాలకులు స్పందించాలి.**

ఇటీవల కొత్తగా వైసీపీప్రభుత్వంలో స్వామివారి సేవలో తరించే అర్చకులపై దాడులు ఎక్కువయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ సమీపంలోని చెరుకువాడ గ్రామం లో అర్చకుడిపై వైసీపీనేతలు దాడికి పాల్పడ్డారు. దాంతో స్థానిక దేవాలయం 15 రోజు లు మూతపడింది. గుంటూరులో శ్యామలానగర్లోని వెంకటేశ్వరస్వామి అర్చకుడిపై దాడిచేశారు. ప్రకాశం జిల్లాలో ఒక పాతశివాలయంలో అర్చకుడిని అవమానించారు. ఇలాంటి దారుణాలకు ఎందుకు పాల్పడుతున్నారో.. ప్రత్యేకంగా హిందూ సమాజంపైనే ఎందుకింత కర్కశంగా వ్యవహరిస్తున్నారో పాలకులు సమాధానం చెప్పాలి. ప్రభుత్వం లో ఉన్నవారు కులమతాలు.. వర్గవైషమ్యాలకు అతీతంగా వ్యవహరించాలనే ఆలోచన తో మసులుకోవాలని పాలకులకు సూచిస్తున్నాం.

వైసీపీప్రభుత్వానికి..అసలు ముఖ్య మంత్రికే ఎవరిపైనా గౌరవం లేదు. అయ్యప్పస్వాములపై వైసీపీనేతల దాడిని ప్రభు త్వం ఎలా సమర్థించుకుంటుందో చెప్పాలి. దేవుళ్లతో.. దేవుడిని నమ్ముకొని బతికేవారితో ఆటలాడితే ఎంతటివారైనా కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని.. ఆ దేవుడే అలాంటివారికి తగినశాస్తి చేస్తాడు." అని బుచ్చిరామ్ ప్రసాద్ హెచ్చరించారు.

# నా మాటలు వక్రీకరించారు.. దుష్ప్రచారం సరికాదు...

- నా మాటలు వక్రీకరించారు.. దుష్ప్రచారం సరికాదు...
- ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్

**రాజధాని వార్తలు, విజయవాడ:** తనకు, ప్రభుత్వానికి మధ్య అగాథం సృష్టించడానికి ఓ పత్రిక ప్రయత్నించటం చాలా బాధాకరమని, తన మాటలు వక్రీకరించారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శ్రీ. మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం విజయవాడ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లోని 4వ అంతస్తులో ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ తాను ఈ నెల 2న మాకినేని సుందరయ్య భవన్ లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఇంప్లిమెంటేషన్ స్టేటస్ అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా వెళ్లటం జరిగిందన్నారు. అక్కడ ఎస్సీలు అందరూ తమ బాధలు చెప్తుంటే, ఎస్సీ కులంలో పుట్టిన నేను కూడా పెద్ద బాధితుడినే అనడం అందరికీ తెలిసిందే అన్నారు. దానిని ఒక పత్రిక ఈ ప్రభుత్వంలో నేను పెద్ద బాధితుడిని అని వక్రీకరించేలా రాయడం సరికాదన్నారు. ఈ అంశంపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను ప్రభుత్వానికి దూరం చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అన్న మాటలను ప్రభుత్వానికి లింక్ పెట్టి బురద జల్లటం పెద్ద ఘోరమన్నారు. ప్రభుత్వంపై ఏమైనా ట్రోల్ చేయాలంటే చేయవచ్చు కానీ తనను కూడా కలిపి చేయటం చాలా బాధపెట్టిందన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా తాను మాట్లాడింది ఏమిటీ, మీరు వ్రాసింది ఏమిటి అని విలేఖరులను ప్రశ్నించారు. వేలాది సంవత్సరాలుగా ఎస్సీలది బాధిత కులమే అన్నారు. అందులో భాగంగా ఎస్సీ సోదరులు బాధితులమని అంటే తాను సైతం పెద్ద బాధితుడినే అనడంలో తప్పేముందని నిలదీశారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్-19 ద్వారా ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ ప్రెస్ అనేవి రెండూ ఒకే ఆర్టికల్ ద్వారా మనకు లభించాయని తెలిపారు. కానీ స్వేచ్ఛను ఇలా దుర్వినియోగం చేయటం న్యాయమేనా అని ప్రశ్నించారు. ఇలా అయితే ప్రజలకు ఎలా సందేశం ఇవ్వాలి అని విక్టర్ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు ఈ 26 నెలల్లో 5 సార్లు పర్యటించానని చెబుతూ.. మరి అప్పుడు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా తాను సెన్సెషనల్ ఇష్యూస్ తీసుకున్నా అవి ఎందుకు రాయలేదని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శ్రీ. మారుమూడి విక్టర్ ప్రసాద్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ మూలకైనా వెళ్లండి తమ జాతి ప్రజలకు ఎలా అండగా ఉంటున్నానో చెబుతారన్నారు. అహోరాత్రులు వారి అభ్యున్నతి, సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేసిన విషయం ఎవరిని అడిగినా చెప్తారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి. శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి, తనకు మధ్య దూరం పెంచాలని, ప్రభుత్వానికి దూరం పెట్టాలని చూడటం హేయమన్నారు. ఈ సందర్భంగా ఫోర్త్ ఎస్టేట్ బాధ్యతలను గుర్తుచేశారు. అత్యున్నత పదవిలో ఉన్న తన మీదనే ఇలా రాస్తే ఇక సామాన్యుని పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తనకు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదని, కేవలం అంబేద్కర్, బుద్ధుడి భావజాలంతో పనిచేస్తున్న తనను ముఖ్యమంత్రి గుర్తించి ఎస్సీలకు న్యాయం జరగాలంటే ఇతను కరెక్ట్ అని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా అత్యున్నత పదవిని ఇవ్వటం జరిగిందని విక్టర్ ప్రసాద్ వివరించారు.

సీఎం జగన్ మోహన్ రెడ్డి తనను ఎప్పుడూ గౌరవంగా చూస్తారని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శ్రీ. మారుమూడి విక్టర్ ప్రసాద్ తెలిపారు. వాస్తవం ఇలా ఉంటే ఈ ప్రభుత్వంలో తాను పెద్ద బాధితుడిని అని ట్రోల్ చేయటం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. తాను ఈ ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నానని, తన మీద లేనిపోని అభాండాలు వేయటం మనస్సును కలిచివేసిందన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు సీఎం జగన్ మోహన్ రెడ్డితోనే ప్రయాణమని



ఘంటాపథంగా చెప్పారు. పదవి ఉన్నా లేకపోయినా తన జాతి కోసం కడదాకా సేవ చేస్తానని స్పష్టం చేశారు. తన సామాజిక వర్గం కోసం ఎంతో మేలు చేశానని చెబుతూ ప్రధానంగా పేదలు, అర్హులకు వ్యవసాయ భూమి ఇప్పించడం జరిగిందని, ఎన్నో కేసులను 302గా మార్పించడం జరిగిందని, రాష్ట్రమంతా పర్యటిస్తూ దేవాలయాల్లో ప్రవేశాలకు నోచుకోని వారికి దర్శన భాగ్యం కల్పించానని చెప్పుకొచ్చారు. ఇలాంటి ముఖ్యమైన అంశాలను ఎందుకు రాయలేదని నిలదీశారు. కానీ ఇలా తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శ్రీ. మారుమూడి విక్టర్ ప్రసాద్ హెచ్చరించారు.

ట్విట్టర్ లో ఒక నాయకుడు తనపై పోస్ట్ పెట్టాడని, ఆయనకు ధైర్యం ఉంటే తన ముందుకొచ్చి మాట్లాడాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ సవాల్ విసిరారు. అమరావతిలో వందల, వేల ఎకరాలు ఎస్సీల భూములు కాజేసిన వ్యక్తి తనపై అంత ఆసక్తి ఏంటని నిలదీశారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా పార్టీలకతీతంగా అందరికీ న్యాయం అందేలా చర్యలు తీసుకుంటుమన్నారు. అందుకనే ఎస్సీ కమిషన్ కు జ్యూడీషియల్ పవర్స్ కావాలని కోరానన్నారు. మానిటరింగ్ విజిలెన్స్ కమిటీలో అంబేద్కర్ భావజాలం ఉన్న వాళ్లనే కమిటీ సభ్యులుగా తీసుకోవాలని చెప్పానన్నారు. ఇలాంటి అంశాలు రాయడం మానేసి దుష్ప్రచారం చేయడం తగదని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శ్రీ. మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.

rajadhanivartalu.com

# అమరావతిలో దొంగలు

- రాజధానిలో నిర్మాణసామగ్రి.. యంత్రసామగ్రి.. ఇతర విలువైన పరికరాలు.. పైపులు.. అధికారపార్టీ వారే దొంగిలిస్తుంటే, ముఖ్యమంత్రి పోలీస్ వ్యవస్థ చోద్యం చూస్తున్నాయి
- అధికారంలోకి రాకముందు అమరావతిపై ఎక్కడలేని ప్రేమ ఒలకబోసిన జగన్.. పదవి రాగానే రైతుల్ని నట్టేట్ట ముంచాడు, వారికి కౌళ్లు కూడా చెల్లించకుండా కక్ష సాధింపులకు పాల్పడుతున్నాడు
- 1420 రోజులకు పైగా అమరావతి కోసం ఉద్యమిస్తున్న మహిళలు రైతుల ముఖం కూడా చూడటానికి ఈ ముఖ్యమంత్రికి మనసు రాలేదు
- జగన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం అమరావతిపై ఎన్నికుట్రలు..కుతంత్రాలు పన్నినా అంతిమంగా న్యాయం, ధర్మాన్ని నమ్ముకున్న రాజధాని రైతులే గెలుస్తారు.
- పాలడుగు వినీల

**రాజధాని వార్తలు,** మంగళగిరి: ప్రజారాజధానిలో ప్రభుత్వదొంగలు పడ్డారని.. గతప్రభుత్వం రాజధానిలో నిర్మించిన నిర్మాణాలను విధ్వంసంచేసి.. మొత్తంగా అమరావతిని వైసీపీప్రభుత్వం నాశనం చేస్తే.. అధికారపార్టీ అండతో కొందరు దొంగలు అక్కడి ఇసుక, కంకర ఇతర నిర్మాణ సామగ్రి.. యంత్రసామగ్రి..వస్తువులను దోచేస్తున్నారని, ఆఖరికి డ్రైనేజ్ వ్యవస్థకోసం వేసిన పైపులు, తాగునీటి పైపుల్ని కూడా దొంగిలిస్తుంటే, ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం సిగ్గుచేటని తెలుగుమహిళా నేత పాలడుగు వినీల ఆవేదన వ్యక్తం చేశారు.

" రాజధానిలో జరిగే దొంగతనాలు.. వాటికి పాల్పడుతున్న దొంగలని యథేచ్ఛగా వదిలేసిన పోలీస్ శాఖ.. రాజధాని మహిళలు, రైతులపై మాత్రం పనిగట్టుకొని మరీ తప్పుడు కేసులు పెడుతోంది. రాజధానిలో ఉంటున్న ముఖ్యమంత్రికి.. డీజీపీకి అక్కడ జరుగుతున్న దొంగతనాల గురించి తెలియదా? మాయమవుతున్న నిర్మాణసామగ్రి, ఇతర పరికరాలు, యంత్రాలు కనిపించడం లేదా?

అధికారంలోకి రాకముందు అమరావతిపై ఎక్కడలేని ప్రేమ ఒలకబోసిన జగన్.. పదవి రాగానే రాజధాని రైతుల్ని నట్టేట్ట ముంచాడు అధికారంలోకి రాకముందు రాజధాని అమరావతి ఎక్కడికీపోదని.. ఆప్రాంత ప్రజల్ని మభ్యపెట్టి, అసైన్డ్ భూముల రైతులకుకూడా ఇతర రైతులకు ఇచ్చినట్టే సమాన ప్యాకే జీ ఇస్తానని, రైతుకూలీలకు నెలకు రూ.5వేలు ఇస్తానని మాయమాటలు చెప్పిన జగన్ అధికారంలోరి రాగానే తన నిజస్వరూపం బయటపెట్టుకున్నాడు. రాజధాని రైతుల్ని నమ్మించి వారి గొంతుకోశాడు. రాజధానిని నాశనంచేసి.. తనలోని విధ్వంసకుడిని సంతృప్తిపరుచుకున్న ముఖ్యమంత్రి.. దాదాపు 1420రోజులకు పైగా రాజధానికోసం రైతులు, మహిళలు ఉద్యమాలు చేస్తుంటే, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాడు. ఇన్నేళ్లుగా రైతులు ఎందుకు రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తున్నారు.. వారి సమస్యమిటనే కనీస ఆలోచన కూడా ఈ ముఖ్యమంత్రికి రాకపోవడం నిజంగా బాధాకరం. చివరకు జగన్ నాలుగున్నరేళ్ల పాలనతో రాష్ట్రం రాజధాని లేని అనామక రాష్ట్రంగా దేశంలో నిలిచింది.

**అమరావతి నిర్మించలేకే జగన్ అండ్ కో పూటకో రకంగా రాజధానిపై దుష్ప్రచారం చేశారు**

అమరావతి నిర్మాణం చేతగాక.. టీడీపీప్రభుత్వంలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని.. ఆ పార్టీనేతలు భూములు అమ్ముకున్నారని.. రాజధాని నిర్మాణం చాలా ఖర్చుతో కూడిందని రకరకాల కుంటిసాకులు చెప్పి నాలుగేళ్ల పాటు జగన్ అతని పరివారం కాలయాపన చేసింది. అధికారంలోకి రాకముందు... అమరావతిని కొనియా డి.. దాని నిర్మాణాన్ని కొనసాగిస్తామని చెప్పిన జగన్.. అతని పార్టీ నేతలు పదవులు దక్కగానే నాలుక మడతేశారు.

స్పీకర్ స్థానంలో ఉన్న తమ్మినేని సీతారామ్ ఇంగితం లేకుండా రాజధానిని ఎడారితో పోలిస్తే.. కొందరు మంత్రులు శ్మశానమని..పందులు తిరుగుతున్నాయని, నిర్మాణాలు లేవని ఇష్టానుసారం నోరుపారేసుకున్నారు. అమరా వతి నివాసానికి అనుకూలమైంది కాదని చెప్పిన ఈ మంత్రులు.. ముఖ్యమంత్రే ఎక్కడో మారుమూల ప్రాంతాల్లోని వారికి అక్కడ ఇళ్లస్థలాలు ఎందుకు కేటాయించారో చెప్పాలి.

# నాసిన్ ను సందర్శించిన ఆర్థిక శాఖ మంత్రి

**రాజధాని వార్తలు** పుట్టపర్తి: గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఉన్న జాతీయ కస్టమ్స్ పరోక్ష పన్నులు మరియు మాదక ద్రవ్యాల అకాడమీ (నాసిన్)ను శనివారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి రాజేంద్ర నాథ్ రాష్ట్ర ప్రత్యేక ఆర్థిక శాఖ కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్ జిల్లా జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్ పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తిక్ తదితరులతో కలిసి నాసిన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నాసిన్ లో నూతనంగా ఏర్పాటు చేయనున్న ( ఐ ఆర్ ఎస్) ఇండియన్ రెవెన్యూ సర్వీస్ శిక్షణ కేంద్రం కు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. తొలుత నాసిన్ అకాడమిలో జరుగుతున్న పురోగతి గురించి సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐఆర్ఎస్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన పనులకు సంబంధించి మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన పనుల అభివృద్ధిపై ఆయా శాఖల ద్వారా ఆరా తీశారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుండి నాసిన్ వరకు 34.15 కిలోమీటర్ల మేరకు నీటి సరఫరా పైపు లైన్ల పనులు ఏ దిశకు చేరుకున్న వివరాలను ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సోనీ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే పాలసముద్రం చెరువు అభివృద్ధికి సంబంధించి రూ. 4 కోట్ల 32 లక్షల వ్యయంతో ఇదివరకే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో పాలసముద్రం చెరువుల తూముల మరమ్మత్తులు, కట్టల పటిష్టత చర్యలు, నీటి సరఫరా కాలువల మరమ్మతులు, చెరువు సామర్థ్యం పెంచడానికి అవసరమైన చర్యలు , జంగిల్ క్లియరెన్స్ తదితర అంశాలపై మైనర్ ఇరిగేషన్ గంగాధర్, లక్ష్మి నారాయణతో చర్చించారు. అకాడమీ నందు గ్రీనరీ కు సంబంధించిన పనులకు సహకరించాలని అలాగే అవసరమైన మొక్కలను అందజేయాలని అటవీ శాఖ అధికారి శ్యామలను మంత్రి సూచించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ ద్వారా ఇప్పుడు వరకు జరిగిన ఎలక్ట్రికల్ లైన్స్ పనులు, నేషనల్ హైవే , రైల్వే లైన్ల ఏర్పాటు తదితర అంశాలపై ఆయా శాఖ అధికారుల తో సమీక్షించారు. అలాగే గత సమీక్ష సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై ఇప్పటివరకు జరిగిన భవన నిర్మాణ వివరాలు అభివృద్ధి పురోగతి మరియు పెండింగ్ పనులపై కూడా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చర్చించారు. వీలైనంత త్వరగా పెండింగ్ పనులను పూర్తి చేయగలిగినట్లయితే సత్వరమే ఐ ఆర్ ఎస్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించుకొనేందుకు అవకాశం ఉంటుందని అందువల్ల వీలైనంత త్వరగా పనులను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

అనంతరం పాత్రికేయ ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారాలతో నాసిన్ మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాసిన్ తోపాటు రాష్ట్రంలో ఏర్పాటు అయ్యే సంస్థలకు సంబంధించి అన్ని విధాల సంపూర్ణ సహకారాలు అందిస్తున్నట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. నాసిన్ కేంద్రంలో త్వరలోనే ప్రారంభం కానున్న ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ శిక్షణ కేంద్రంలో అన్ని వసతుల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఐఏఎస్, ఐపీఎస్ శిక్షణ కేంద్రాల ఏర్పాటు లాగానే మన రాష్ట్రానికి ఐ ఆర్ ఎస్ మంజూరు కావడం శుభ పరి నామమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నట్లు మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి కానునట్లు మంత్రి తెలిపారు. ఐఆర్ఎస్ శిక్షణ కేంద్రం ఇది కేవలం దేశానికే కాకుండా దక్షిణ ఆసియా ప్రాంతంలోని వివిధ దేశాల నుంచి కూడా అధికారులు ఈ కేంద్రంలో శిక్షణ పొందే అవకాశం ఉందని రాష్ట్ర గౌరవానికి ఐఆర్ఎస్ శిక్షణ కేంద్రం ఏర్పాటుఎంతో దోహదపడుతుందని మంత్రి తెలిపారు.

నాసిన్ లో పనిచేస్తున్న అధికారులు , ఉద్యోగుల కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్యను అందించి ప్రోత్సహించే దిశగా త్వరలోనే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కానున్నట్లు మంత్రి తెలిపారు. స్థానికుల కుటుంబాల పిల్లలకు కూడా కేంద్రీయ విద్యాలయంలో వీలైనంతగా ప్రవేశ అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు నాసిన్ పరిశీలించడానికి విచ్చేసిన మంత్రికి జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, సబ్ కలెక్టర్ కార్తిక్, కేంద్ర రెవెన్యూ సెక్రెటరీ సంజయ్ మలహోత్రా సిబిఐసి ఛైర్మన్ సంజయ్ అగర్వాల్, మెంబర్ అలోక్ శుక్ల, డైరెక్టర్ జనరల్ నాసిన్ ఆర్ కె రాఘవన్ ప్రిన్సిపాల్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ మరియుప్రాజెక్ట్ ఇంచార్జ్ నారాయణస్వామి తదితరులు మంత్రికి పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి హుస్సేన్ పీరా, డి ఈ ఓ మీనాక్షి, సిపిఐ విజయకుమార్, రైల్వే శాఖ నాగభూషణం, ఏపీఎస్పీడీసీఎల్ షణ్ముఖం, నేషనల్ హైవే శ్రావణ్ కుమార్, నాసిన్ మేనేజర్ శ్రీకాంత్, గోరంట్ల తాసిల్దార్ రంగనాయకులు సోమందేపల్లి తాసిల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్య-ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాశ్

**రాజధాని వార్తలు,** చేబ్రోలు: చేబ్రోలు బీసీ బాలికల వసతి గృహం తనిఖీలో భాగంగా 12వ తరగతి విద్యార్థిని కీర్తి నోటు పుస్తకాలు పరిశీలించిన పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాశ్.

ఐఐటీ ఖరగ్ పూర్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ లో సీటు సంపాదించడమే లక్ష్యం అని చెప్పిన కీర్తి. సామాన్య పండ్ల వ్యాపారి కుటుంబంలో పుట్టిన కీర్తి వంటి ఎంతో మంది విద్యార్థులు స్థిరమైన ఆలోచనలతో కలిగి ఉండటం అబ్బుర పరిచిందన్న ప్రవీణ్ ప్రకాశ్.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనబడి నాడు - నేడు వంటి కార్యక్రమాల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నారన్న ప్రవీణ్ ప్రకాశ్.

Ayurvedic Consultation
Dr. Viswanath
9 3 9 3 9 9 0 1 3 8

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానసందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment, Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan